


ఉచిత గుండె వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె నక్కలదిన్నె వద్ద ఉన్న సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వాస్థ్య ఆస్పత్రిలో శనివారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. పట్టణ, పరిసర ప్రాంతాల నుంచి పలువురు గుండె సంబంధిత సమస్యలు గల వారు వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. ప్రతి నెల మూడవ శనివారం స్వాస్థ్య ఆస్పత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని మార్కెటింగ్ హెడ్ పవన్, హరి తెలిపారు. సదావకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైదేహి ఆస్పత్రి (బెంగుళూరు) సిబ్బంది, స్వాస్థ్య ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు


మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు, హాజరైన ప్రజానీకం

రాజోలి జలాశయాన్ని పూర్తి చేస్తా

- ఎంఎస్ఎంఇ పార్కును తరలించబోం
- రూ.80 కోట్లతో గండికోటకు పర్యాటక శోభ
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రను ఉద్యమంగా చేపట్టాలి
- రూ.90 కోట్లతో మైదుకూరుకు అమృత్ స్కీమ్
- మైదుకూరు పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడి


ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి



పారిశుధ్య కార్మికురాలిని సన్మానిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/చాపాడు

రాజోలి జలాశయాన్ని పూర్తి చేసి 90 వేల ఎకరాలకు సాగు నీటిని అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. శనివారం జిల్లాలోని మైదుకూరు పట్టణంలోని కెఎస్‌సి ఫంక్షన్ హాలులో ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి సభ, జడ్‌పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమ ప్రారంభోత్సవానికి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజానీకం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నినాదానికి పరిమితం చేయకుండా ఉద్యమరీతిలో ఉద్యమ రీతిలో ముందుకు సాగాలన్నారు. మెదడు, శరీరం, పని ప్రదేశాలు, ఇళ్లు, ఇంటి పరసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యా సంస్థల్లో ప్రతి మూడవ శనివారాన్ని స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి పరిమితం చేయాలని సూచించారు. మున్సిపాలిటీలో ఏడు కి.మీ సిసిరోడ్లు, మైదుకూరును మోడల్‌గా ఎంపిక, మురుగునీటిని శుద్ధి చేసి పంటలకు మళ్లించాలి. మైదుకూరును మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలన్నారు. మైదుకూరులోని ప్రతింటికీ ట్యాప్ ఇవ్వాలి. ప్రతి ఇంటింటికీ గ్యాస్‌పైప్‌లైన్ వ్యవస్థ అమలు చేయాలన్నారు. రూ.90 కోట్లతో అమృత్ పథకం పనులు చేపడతామని చెప్పారు. రాయలసీమలోని అనంతపురం జిల్లా ఎడారిగా మారబోతందనే హెచ్చరికల నేపథ్యంలో వందల కోట్ల రూపాయలతో హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులను చేపట్టి, రాబోయే పెనుప్రమాదాన్ని నివారించామన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అభివృద్ధి-సంక్షేమం-సుపరి పాలన ఎజెండాతో సాగించిన ప్రచారాన్ని నమ్మి జిల్లా ప్రజానీకం ఉమ్మడి కడప జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలకు ఎనిమిదింటిని కూటమి పార్టీలకు కట్టబెట్టారన్నారు. కడప పార్లమెంట్ స్థానాన్ని సైతం స్వల్ప మెజార్టీతో కోల్పోయామని, మరింత శ్రమించి ఉంటే దక్కించుకునే అవకాశం ఉండేదన్నారు. కొప్పర్తి పారిశ్రామిక వాడలోని ఎంఎస్ఎంఇ తరలించ బోమని, ఎపిజిబి ప్రధాన కార్యాల యాన్ని సైతం కేంద్రంతో సంప్ర దించిన అనంతరం సానుకూల నిర్ణయం తీసుకు ంటామని తెలిపారు. కేంద్రం కొప్పర్తి పారిశ్రామికవాడకు రూ.2,300 కోట్లు ఇచ్చిందని, దీంతో సమీపంలో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ వస్తే జిల్లా ప్రగతి పరుగులు పెడుతుందన్నారు. గండికోట పర్యాటక ప్రాజెక్టు అభివృద్ధి పరచడం ద్వారా టూరిస్ట్ హబ్‌గామారి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. దేశంలో సంక్షేమ పథకాలకు ఎన్టీఆర్ ఆదర్శనీ యుడని కొనియాడారు. రూ.2 కిలోబియ్యం, జనతా వస్త్రాలు, పక్కాఇళ్లు, మహిళలకు ఆస్తిహక్కు, బిసిలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక అవకాశాలను కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. మైదుకూరుకు బిసి ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్నాడని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టిన దాఖలాల్లేవన్నారు. ఎన్టీఆర్ రాకతో దోపిడీ రాజకీయాలకు తెర పడిందని చెప్పారు. రాజకీయాల్లోకి విద్యావంతులను తెచ్చిన ఘనత వహించారని తెలిపారు. పేదరికం లేని సమాజం టిడిపితోనే సాధ్యమన్నారు. రాయలసీమ జిల్లాల ఆదాయాలను అంచనా వేస్తే భవిష్యత్‌లో కడప, అనంతపురం అధిక ఆదాయ జిల్లాలుగా నిలవనున్నట్లు తేలిందన్నారు. కరువు పీడిత జిల్లాలను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. ఇంటికో పారిశ్రామికవేత్తలు తయారు కావాలన్నారు. ప్రతిఒక్కరూ కీ.శే ఎన్‌టిఆర్ ఆదర్శాలకు పునరంకితం కావాలన్నారు. ప్రొద్దు టూరులో నందం సుబ్బయ్య హత్య నేపథ్యంలో ఆయన చూపిన తెగువను స్మరణకు తెచ్చుకోవాలన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని చెప్పారు. అనంతరం టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రమంత్రి నారా లోకేష్‌ను డిప్యూటీ సిఎంను చేయాలని విజ్ఞప్తి చేశారు. తర్వాత మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ మాట్లాడుతూ మైదుకూరులో 100 పడకల ఆస్పత్రికి స్థలం కొరత కారణంగా భవన నిర్మాణ పనులకు టెండర్లు పిలవడం లేదని, స్థలాన్ని కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.రూ.50 కోట్లతో రోడ్లు, రూ.50 కోట్లతో డ్రెయినేజీ పనులకు కేటాయించాలని కోరారు. ఉర్దూ కళాశాల, మార్కెటింగ్ కోల్డ్ స్టోరేజీ, పాలిటెక్నికల్ కళాశాలల భవన నిర్మాణ సదుపాయాలను మంజూరు చేయాలన్నారు. టిజిపి నుంచి తాగునీటి పథకం, రైతు బజార్, డిగ్రీ కళాశాల భవనం, చేనేతలకు వృత్తి పనులు కల్పించాలని, మినీస్టేడియం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సిఎం చంద్రబాబు నాయుడు స్పందించి రాబోలి జలాశయాన్ని పూర్తి చేస్తామని హామీనిచ్చిరు. అనంతరం కడపకు చెందిన అలైక్య చెత్త వ్యర్థాల నుంచి పంటలు పండించిన అలైక్య, మున్సిపల్ కార్మికులు అములమ్మ, గంగాధర్, అనకాపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్‌ల్ని రూ.లక్ష నగదుతోపాటు సన్మానం చేశారు. మైదుకూరు పట్టణం వినాయకనగర్‌కు చెందిన వందన అనే గృహిణిని సన్మానించారు. అనంతరం జర్నలిస్టు పోరం నాయకులు జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం జర్నలిస్టు పోరం సభ్యులు జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, కరోనా మృతులకు పరిహారం, ప్రమాదబీమా, రిటైర్డు జర్నలిస్టులకు పింఛన్ సదు పాయం వంటి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవితా, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వరదరాజులరెడ్డి, మాధవి, పుత్తా చైతన్యరెడ్డి, సి.ఆది నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.టెక్ రవి, మాజీ ఎమ్మెల్యేలు లింగారెడ్డి, విజయమ్మ, టిడిపి నాయకులు హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, ప్రవీణ్, రితీష్, జగన్, పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

చెత్త రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి


వీధుల్లో చెత్త ఊడుస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి - రాయచోటి

చెత్త రహిత జిల్లాగా తీర్చిదిద్ది పరిస రాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పారిశుధ్య కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, మన ఇంటిని మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా పెట్టుకో వడమే మనం సమాజానికి అందిస్తున్న సేవా అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం చేపడుతున్నారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నేడు దేశం, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రదేశాలలో స్వచ్ఛత కార్యక్రమాలను చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మన మున్సిపాలిటీ, గ్రామపంచాయతీలలో ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలలో పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరం చేయాలన్నారు. రాబోయే రోజులలో రాయచోటి పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్ది స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు మైదుకూరులో స్వచ్ఛతహి సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. ఇకనుంచి నెలలో మూడవ శనివారం ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రహదారుల పక్కన, కాలువులు చెరువులు, కుంటలు వద్ద శ్రమదానం చేసి చెత్తాచెదారాలను తొలగించి పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలందరూ కూడా భాగస్వాములు కావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రదేశాలలో స్వచ్ఛత కార్యక్రమాలను చేపడుతామని తెలిపారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి అన్నమయ్య జిల్లాను చెత్త రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ కలిసి చీపురు చేత పట్టుకుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పరిసరాలను శుభ్రం చేశారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మానవహారం నిర్వహించి ప్రజలచే స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వాసు బాబు, ఆసుపత్రి వైద్యులు సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు, పారిశుధ్య కార్మికులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- కలెక్టర్ చామకూరి శ్రీధర్


ఎన్‌టిఆర్ లే అవుట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి - రాయచోటి

మండలంలోని దిగువ అబ్బవరం ఎన్‌టిఆర్ నగర్ గృహ నిర్మాణ లే అవుట్లలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి రూరల్ దిగువ అబ్బవరం ఎన్టీఆర్ నగర్ అవుట్‌ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పలు పనులను తనిఖీ చేశారు. లే అవుట్‌లో సిసి రోడ్ల నిర్మాణ ప్రగతి, విద్యుత్ పోల్స్, లైన్ల ఏర్పాటు, నీటి వసతి, ఇతర మౌలిక వసతుల కల్పన, ఆర్చి నిర్మాణం తదితరాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు జారీ చేశారు. చేపట్టిన పనులను మాసంతంలోగా నాణ్యతగా పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పనుల పూర్తిలో భాగంగా రోజువారి ప్రగతిని తనకు తెలియజేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఇ దయాకర్ రెడ్డి, హౌసింగ్, డ్వామా పీడీలు శివయ్య, వెంకటరత్నం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ ప్రసన్నకుమార్, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, హౌసింగ్ డిఇ సుబ్బరామయ్య, ఎఇ రామ్మోహన్‌రెడ్డి, తహశీల్దార్ పుల్లారెడ్డి, ఎంపిడిఒ వెంకటేష్, విద్యుత్, హౌసింగ్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

స్పాట్ వాల్యుయేషన్ రెమ్యూనరేషన్ చెల్లించాలి

- యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

ప్రజాశక్తి - రాయచోటి

2023-24 మార్చి, ఏప్రిల్లో నిర్వహించిన 10వ తరగతి పరీక్షల జవాబు పత్రాలు దిద్ది మార్కుల వేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన టిఎ, డిఎ, రెమ్యూనరేషన్ రూ.24 లక్షలు ఇంతవరకు ఇవ్వలేదని, వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబిర్ పేర్కొన్నారు. శనివారం కడపలోని పాఠశాల విద్యా ప్రాంతీయ సంచాలకులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 మార్చిలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్‌లుగా పనిచేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన టిఎ, డిఎ, రెమ్యూనరేషన్, 2024 ఏప్రిల్లో స్పాట్ వాల్యుయేషన్ నిర్వహించిన ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్, బయాలజీ ఉపాధ్యాయులకు డిఎ చెల్లించలేదని పేర్కొన్నారు. అలసత్వంపై విచారించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, రెమ్యూనరేషన్ చెల్లింపుపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆర్‌జెడి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత విషయంపై విచారించి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్, మహేష్ బాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు తోడ్పడండి

- ఆర్‌జెడికి యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి-కడప అర్బన్ : ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి, పరిరక్షణకు పాటుపడాలని పాఠశాల విద్య ఆర్‌జెడి కె.శామ్యూల్‌కు యుటిఎఫ్ కడప, అన్నమయ్య జిల్లాల శాఖలు విజ్ఞప్తి చేసింది. పాఠశాల విద్య కడప రీజనల్ జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది బాధ్యతలు చేపట్టిన కె.శామ్యూల్‌ను శనివారం ఆర్‌జెడి కార్యాలయంలో యుటిఎఫ్ నాయకులు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్‌బాబు, అన్న మయ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.హరిప్రసాద్, ఎస్.జాబీర్ పాఠశాల విద్య నూతన ఆర్‌జెడి కె.శామ్యూల్‌తో మాట్లాడుతూ పాలకులు విద్యారంగంలో ప్రవేశపెట్టిన సంస్కరణల వల్ల ప్రభుత్వ విద్యా రంగం అనేక సవాళ్లను ఎదుర్కొం టుందని తెలిపారు. ప్రత్యే కించి ప్రాథమిక విద్యారంగం సంక్షోభంలో కొట్టు మిట్టాడు తున్నదని పేర్కొన్నారు. పాలకులు ప్రవేశపెట్టిన సంస్కరణలు ప్రయివేటు, కార్పొరేటు శక్తులకు ఊతమిచ్చినట్లుగా ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధిని కాంక్షించే వ్యక్తిగా ఆర్జెడి బాధ్యతలు చేపట్టిన ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు పూర్తిస్థాయిలో కృషి చేయాలని కోరారు. గత కొంత కాలంగా విద్యా క్షేత్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, అధికారులకు సమన్వయం కొరవడిందని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా రంగం మెరుగైన ఫలితాలను సాధించలేకపోతున్నదని చెప్పారు, అధికారులు పాఠశాలల సందర్శన సందర్భంగా గుర్తించే చిన్న చిన్న లోపాలను స్నేహ పూరిత వాతావరణంలో సరిదిద్దుకునే విధంగా ఉపాధ్యాయులతో చర్చించడం లేదని, చిన్న చిన్న కారణాలకు దూషించడం, మెమోలు, షోకాజు నోటీ సులు జారీ చేయడం లాంటి విధానాలకు పాల్పడుతున్నారన్నారు. నూతన ఆర్‌జెడిగా అధికారులకు, ఉపాధ్యాయులకు సమన్వయం పెరిగేందుకు, తద్వారా విద్యా క్షేత్రంలో మెరుగైన ఫలితాలను సాధించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆర్‌జెడి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు పాటుప డేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని, పాఠశాలల్లోని చిన్న చిన్న సమస్యలను స్నేహపూరిత వాతావరణంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి ఉపాధ్యాయ సంఘాల సూచనలను కూడా తీసుకుంటానని, జిల్లాలో విద్యారంగాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసి ంహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి .రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు దిలీప్ చక్రవర్తి, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

దిల్‌రుబా సినిమా పాటను విడుదల చేసిన హీరో కిరణ్

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లె మిట్స్ కళాశాలలో హీరో కిరణ్ అబ్బవరం నూతన సినిమా దిల్‌రుబా సినిమా పాటను ప్రారంభించారు. సినీ ప్రియులు, మీడియా సిబ్బంది, అభిమానులు పెద్ద సంఖ్యలో గుమిగూడి ఈ ఉత్తేజకరమైన ఆవిష్కరణను వీక్షించారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ రుక్సార్ ధిల్లాన్, డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ విశ్వాస్ డేనియల్, కొరియోగ్రాఫర్ జిట్టు మాస్టర్, గేయ రచయిత భాస్కర్ భట్ల, దర్శకుడు, రచయిత విశ్వ కరుణ్, కళాశాల ఆర్‌ఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ ద్వారకానాథ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, కమల్ బాషా పాల్గొన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఈ పాట, సినిమా గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, ఏ సినిమాకైనా సంగీతం గుండె లాంటిదన్నారు. దిల్‌రుబా చిత్రంలో అగ్గిపుల్ల సాంగ్ ప్రేక్షకులతో లోతుగా ప్రతిధ్వనిస్తుందన్నారు. మంత్రముగ్ధులను చేసే మా సినిమా టీజర్ ఇప్పటికే అభిమానులలో సంచలనం సృష్టించాయి, సినిమా విడుదల కోసం అంచనాలను పెంచిందని తెలిపారు. ఈ లాంచ్‌లో మా పాటకు మిట్స్ విద్యార్థులు చేసిన డాన్స్ చాలా బాగుందని విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. సాంగ్ ప్రారంభోత్సవానికి కృషి చేసిన మిట్స్ యాజమాన్యం, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

సిఐటియు, ఎఐఎడబ్ల్యూయు, ఎఐకెఎస్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం రాజంపేటలో జరిగే కార్మిక, కర్షక, దినోత్సవ సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి పిలుపునిచ్చారు. శనివారం వారు రాజంపేట పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ 19న దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, ఐక్యత దినం నిర్వహించాలని జాతీయ కమిటీ పిలుపునిచ్చిందని తెలిపారు.

హోరాహోరీగా సబ్ జూనియర్ హాకీ పోటీలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లి బిటి కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న 14వ హాకీ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ హాకీ పోటీలు హోరాహోరీగా సాగాయి. ఈ పోటీల్లో కడప, అనకాపల్లి జట్లు సత్తా చాటి ఫైనల్ స్థానాన్ని ఖరారు చేసుకున్నాయి. 14వ హాకీ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ హాకీ పోటీలు రెండు రోజులుగా మదనపల్లె బిటి కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నారు. కృష్ణా, విశాఖపట్నం, ఎన్‌టిఆర్, గుంటూరు, నెల్లూరు, ఏలూరు, కడప, కాకినాడ, తిరుపతి, శ్రీసత్యసాయి, పశ్చిమగోదావరి, అన్నమయ్య, చిత్తూరు, అనకాపల్లి జిల్లాల నుంచి హాకీ జట్లు పాల్గొన్నాయి. శనివారం నిర్వహించిన లీగ్ దశ నుంచి క్వార్టర్ ఫైనల్ దాటుకుని సెమీఫైనల్‌లో కడప, తిరుపతి జట్లు అన్నమయ్య, అనకాపల్లి జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఈ పోటీల్లో కడప, అనకాపల్లి జట్లు సత్తాచాటి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేరుకున్నాయి. ఆదివారం ఫైనల్ మ్యాచ్‌ను నిర్వహిస్తున్నట్లు హాకీ అకాడమీ జనరల్ సెక్రటరీ శివప్రసాద్ తెలిపారు. శనివారం జరిగిన మ్యాచ్ లను హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణిక్యరాజు, ట్రెజరర్ థామస్ వీక్షించారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులో నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు ఎంఇఒ వై.లోకేశ్వర్‌రెడ్డి తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంగా శనివారం జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షకు వివిధ ప్రాంతాల నుంచి అనేక మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవోదయ ప్రవేశ పరీక్ష రాయడం కోసం ఈ పరీక్షా కేంద్రానికి 305 మంది విద్యార్థులను కేటాయించారని, వారిలో 276 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 29 మంది గైర్హాజరయ్యారని తెలియజేశారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - రాయచోటి : పట్టణంలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ఫిట్స్ రోగులకు ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయనున్నట్లు మానవతా చైర్మన్ శివ గంగిరెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వ్యవస్థాపకులు హరినాథ్‌రెడ్డి, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జి.బి.ఆర్ ఫౌండేషన్ స్థాపించిన ఆధ్వర్యంలో డాక్టర్ గోపాలం శివన్నారాయణ, ఎమ్‌డి పేదలకు ఉచితంగా వైద్యం చేస్తారన్నారు. మూర్చ రోగులకు ఉచితంగా మందులు కూడా అందిస్తామని ఆయన తెలిపారు. బిపి, షుగర్, పక్షవాతం జబ్బులున్న వారిని పరీక్షిస్తారన్నారు.

దౌర్జన్యకాండ!

ప్రజాదృష్టి

ఇసుక టెండర్ల వ్యవహారం వివాదాస్పదం కావడం విచారకరం. జిల్లాలో సాధారణంగా 13 నుంచి 16 ఇసుక రీచ్‌లు ఉన్నట్లు అంచనా. వేసవి సీజన్ కావడం, నదులు అడుగంటిన నేపథ్యంలో మరో మూడు రీచ్‌లకు మైనింగ్ జిల్లా అధికార యంత్రాంగం టెండర్లు పిలిచింది. నెల రోజుల కిందట తంగేడుపల్లి ఇసుకరీచ్‌కు టెండరు పిలిచింది. శుక్రవారం పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండల పరిధిలోని గండికొవ్వూరు, రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండల పరిధిలోని గుండ్లామూల ఇసుక రీచ్‌లకు జిల్లా మైనింగ్ యంత్రాంగం టెండర్లు పిలిచింది. గండికొవ్వూరు ఇసుక రీచ్‌కు పులివెందులకు చెందిన అధికార టిడిపి నేతల అనుచరులు పరస్పరం తీవ్రంగా పోటీ పడడంతో వ్యవహారం రచ్చకెక్కింది. ఇసుకను మార్కెట్ సరుకుగా మార్చడం దగ్గర నుంచి దాని నిర్వహణ దగ్గర వరకు ప్రభుత్వం స్వార్థపరత్వమే కారణమని తెలుస్తోంది. ఆర్‌డబ్ల్యుఎస్ టెండర్ల దగ్గర నుంచి ఇరిగేషన్ కాంట్రాక్టులు ఇటీవలి ఎక్సైజ్ విభాగం వరకు టెండర్లను ఆన్‌లైన్‌లో వేసుకుని అవకాశాన్ని కల్పించడం తెలిసిందే. మైనింగ్ టెండర్లను సైతం ఆన్‌లైన్ సదుపాయాన్ని కల్పించి ఉంటే ఇటువంటి దౌర్జన్యకాండకు అవకాశం లేకుండా పోయేది. ప్రభుత్వ ఉద్దేశపూర్వక తప్పిదమే కారణమనే వాదన వినిపిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం టెండర్లను ఆన్‌లైన్ ద్వారా నిర్వహించాల్సి ఉంటుంది. పాలనలో పారదర్శకత లభించడంతో పాటు జిల్లా అధికార యంత్రాంగానికి, సామాన్య ప్రజానీకానికి ఉపశమనం లభించే అవకాశం ఉంటుందని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు. పులివెందుల నియోజకవర్గ పరిధిలోని వేంపల్లి, వేముల, పులివెందుల, లింగాల తదితర మండలాలకు చెందిన పలుగ్రామాల్లో రూ.కోట్లాది బెట్టింగ్‌తో కూడిన కోడిపందేలు జోరుగా సాగడం ఆందోళనకరం. పోలీస్ యంత్రాంగం సంక్రాంతి పర్వదినానికి ముందు నుంచే కోడిపందేలు చట్టరీత్యా నేరమని ప్రచారం చేయడం వరకు బాగానే ఉంది. వాస్తవంలో కోడిపందేలు సాగిన మండలాలకు చెందిన పోలీస్ అధికారులపై ఎటువంటి చర్యలు లేకపోవడంతో పోలీసుల ప్రచారం ఉత్తిదేనని తేలిపోయింది. మూగజీవాల మధ్య బెట్టింగులతో కూడిన పందేలు పెట్టి చలిమంట కాచుకోవడం రాక్షసత్వం. ఇటువంటి రాక్షసత్వానికి ఒడిగట్టిన అసాంఘిక శక్తుల్ని అటుంచితే అందుకు పరోక్షంగా సహకరించిన బాధ్యత వహించిన సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో సామాన్యులను అటుంచితే అసాంఘిక, సంఘవిద్రోహ శక్తులకు పోలీసులన్నా, చట్టాలన్నా ప్రజలకు చులకనభావం ఏర్పడ డంతో పాటు గౌరవం, భయం పోయే అవకాశాలు ఉన్నాయని చెప్పవచ్చు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి



వీధి కుక్కలను తరలిస్తున్న పంచాయతీ సిబ్బంది

వీధి కుక్కలు తరలింపు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-గాలివీడు

'గాలివీడులో కుక్కల బెడద' అనే శీర్షికతో శుక్రవారం ప్రచురితమైన వార్తకు పంచాయతీ అధికారులు స్పందించారు. ఎంపిడిఒ సి.ఎ.జవహర్‌బాబు ఇఒపిఆర్‌డి శ్రీనివాసులును ఆదేశించగా ఇఒపిఆర్‌డి, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు నాయక్‌తో కలిసి తిరుపతి నుంచి కుక్కలు పట్టడానికి నలుగురిని తీసుకువచ్చి శుక్ర, శనివారం రెండు రోజులు పాటు కుక్కల కోసం గాలించారు. పెద్దూరు కస్పా, బస్టాండు, చే క్క వాండ్లపల్లి ఇంకా కుక్కలు ఎక్కువగా ఉన్న వీధులలోకి వెళ్లి కుక్కలను పడుతున్నామని వీటిని గువ్వల చెరువు ఘాట్లో వదిలిపెడుతున్నామని గొర్ల సంతకు కర్ణాటక నుంచి వచ్చే వాహనాలు కుక్కలు తీసుకొచ్చి ఇక్కడ వదులుతున్నారని వారికి కూడా నోటీసులు జారీ చేస్తామని వారు పేర్కొన్నారు.

ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణం శుభ్రం

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-గాలివీడు

'అధ్వానం..ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణం' అనే శీర్షికతో ప్రజాశక్తి దినపత్రికలో ఈనెల 12న ప్రచురితమైన కథనానికి రాయచోటి డిపోకు చెందిన డిఎం స్పందించారు. రాయచోటి కంట్రోలర్ బిబి. నాయక్‌ను పంపి బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేయించారు. బస్టాండ్‌లో డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేయాలసిన అవసరం ఉందని ప్రయాణికులు పేర్కొన్నారు. రెండు టీ కొట్టులకు గదులు ఇచ్చారని, అక్కడ టీ, బీడీ, సిగిరెట్లు తాగి వ్యర్థాలను బస్టాండ్‌లోనే వేస్తున్నారని అన్నారు. దీంతో బస్టాండ్ ఆవరణమంతా కలుషితమయ్యే పోతోందని అన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. కార్యక్రమంలో కార్లో ప్రతాప్, ఆర్‌టిసి కంట్రోలర్ శ్యామల పాల్గొన్నారు.



బస్టాండ్‌ను శుభ్రం చేయిస్తున్న బిబి.నాయక్

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలోని 108 పైలెట్‌రాజు తన కుమార్తె గ్రీష్మ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం వాయల్పాడు పట్టణంలోని శ్రీ చౌడేశ్వరీదేవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తన కుమార్తె జన్మదినాన్ని నిరాడంబరంగా జరుపుకొని, అందుకయ్యే ఖర్చుతో శ్రీచౌడేశ్వరీదేవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఒక పూట భోజనం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. పిల్లల్లో చిన్నప్పటి నుండే సేవా దృక్పథాన్ని అలవరచుకునేలా చేయడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. సమాజంలో అభాగ్యులను, నిరాదరణకు గురైన వారిని మానవతా దృక్పథంతో ఆదరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

రెవెన్యూ సదస్సులకు 715 దరఖాస్తులు

ప్రజాశక్తి-గాలివీడు

గత డిసెంబర్ 6 నుంచి జనవరి 8వ తేదీ వరకు మండలంలోని 14 రెవెన్యూ గ్రామాలలో జరిగిన రెవెన్యూ సదస్సుకు 715 దరఖాస్తులు అందినట్లు తహశీల్దార్ జె.బాగ్యలత పేర్కొన్నారు. అరవీడు 95 దరఖాస్తులు, వెలిగల్లు 63, తూముకుంట 57, గాలివీడు-1. 30, గాలివీడు-2లో 20, గోరాన్ చెరువు 68, నూలివీడు 38, తలముడిపి, కొర్లకుంట 69, పందికుంట 20, పూలికుంట 41, గరుగుపల్లి 93, గుండ్ల చెరువు 25, గోపనపల్లి 35, ప్యారం పల్లి 11, ఎగువ గొట్టివీడు 32, బీమలదెన్న పల్లి 18, దరఖాస్తులు అందినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ దరఖాస్తులలో మండల స్థాయిలో జరిగేవి, తమ పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. పరిష్కారం కాని దరఖాస్తులను ఆర్‌డిఒ, జెసి, కలెక్టర్ లాగిన్‌లో జరిగే వాటికి బదిలీ చేస్తామని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రైతులు, ప్రజలకు న్యాయం చేస్తామని ఆమె పేర్కొన్నారు.

ఎస్‌సి వర్గీకరణపై అభ్యంతరాలుంటే తెలపండి

ప్రజాశక్తి-రామాపురం

ఎస్‌సి వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ మిశ్రా కమిటీకి మండలంలోని ఎస్‌సిలు అభ్యంతరాలు సోమవారం చిత్తూరులో జరిగే రాజీవ్ మిశ్రా కమిటీ ముందు హాజరై తమ అభ్యంతరాలు తెలపాలని అన్నమయ్య జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకట రమణ కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్‌సి కులాల వర్గీకరణ కొరకు ప్రభుత్వం రాజీవ్ మిశ్రా కమిటీ ఏర్పాటు చేసిందని తెలిపారు.

రీసర్వేకు భూమి ధ్రువపత్రాలతో హాజరు కావాలి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

రాష్ట్ర ప్రభుత్వం భూమి సమస్యలను పరిష్కరించడానికి ప్రతిష్టాత్మకంగా సోమవారం నుంచి రీసర్వే కార్యక్రమాన్ని పునః ప్రారంభిస్తోందని తహశీల్దార్ ధనుంజయులు, రీ సర్వే డిటి సిరాజుద్దీన్ పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు నిమ్మనపల్లి మండలంలోని మాచిరెడ్డిగారిపల్లి రెవెన్యూ గ్రామంలో 20 నుంచి రీసర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. రీసర్వేలో 16 మంది సర్వేయర్లు నాలుగు బృందాలుగా ఏర్పడి గ్రామంలోని భూములను సర్వే చేస్తారని అన్నారు. రైతులు వారి భూములకు సంబంధించిన రికార్డులు, 1బి నకలు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, భూమి హక్కు దారుల ఫోన్ నెంబరుతో భూమి రీ సర్వే చేయు సమయంలో రైతులు హాజరు కావాలని తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-రాయచోటి

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు జన్మదినం సందర్భంగా పట్టణంలోని గాలివీడు రోడ్డులో టిడిపి కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రసాద్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు దాదాపు 200 మంది వరకు రక్తదానం చేశారు. అనంతరం కేకులు కట్ చేస్తూ, మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** ఆపదలో ఉన్న వారికి యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అండగా నిలుస్తోంది. బెంగళూరు నగరంలోని ఎం.ఎస్. రామయ్య ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న ఓ మహిళకు రక్తం అవసరం ఏర్పడింది. ఈ విషయం ఫౌండేషన్ దృష్టికి రావడంతో వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ ఆదేశాల మేరకు సభ్యులు శరత్, కార్తిక్ మహిళకు రక్తాన్ని అందించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. ఇందుకు సభ్యుల సహకారం మరువలేనిదన్నారు. సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.



బి.కొత్తకోట : రక్తదానం చేస్తున్న యువకులు


ఎన్‌టిఆర్ సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలి : మంత్రి



రాయచోటి : ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్వర్గీయ ఎన్‌టి.రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని దిగువఅబ్బవరం గ్రామంలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్‌టిఆర్ గతంలో రాష్ట్రానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవాస్ఫూర్తిని ప్రతి కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోటిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు కారణజన్ముడని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ వర్ధంతిని పట్టణంలో జరుపుకున్నారు. కమ్మగడ్డ వీధి ఎన్టీఆర్ సర్కిల్, నిమ్మనపల్లి సర్కిల్ తదితర ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరవం పేరిట తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ పరిశీలకులు గాజుల శివరాం ప్రతాప్, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, మోడెం సిద్ధప్ప, ముసలికుంట నాగయ్య, బాలుస్వామి, షంషీర్, నాగూర్ వలి, ఉప్పు రామచంద్ర పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** తెలుగు సినిమా రంగాన్ని,దేశ రాజకీయ రంగాన్ని మలుపు తిప్పి నూతన చరిత్రకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి ఎన్.టి.రామారావు అని రాజంపేట పార్ల మెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు పేర్కొన్నారు. కూటమి నాయకులతో కలిసి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడే పేదల కోసం ఏర్పాటు చేసిన అల్పా హారం ప్రారంభించి, ప్రభుత్వ ఆసుపత్రి నందు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దె పల్లి ప్రతాప్‌రాజు, టిడిపి మండల అధ్యక్షులు గన్నె సుబ్బనరసయ్య నాయుడు, ఉపాధ్యక్షులు సతీష్‌రాజు, పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మ ణ్యం నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, కమ్మ సంఘం జిల్లాఅధ్యక్షులు శివ నారాయణచౌదరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రామాపురం :** ఎన్.టి.రామారావు వర్ధంతి సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు ఎం.రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోమండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలి వద్ద శనివారం ఎన్‌టిఆర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గాలివీడు సురేందర్ రెడ్డి, పప్పిరెడ్డి హరినాథ్‌రెడ్డి, సహదేవరెడ్డి, రాంబసిరెడ్డి, ఆగ్రో వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** మండల కేంద్రమైన నిమ్మనపల్లిలో టిడిపి మండలాధ్యక్షులు పుర్రా వెంకటరమణ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తవళంలో, నిమ్మనపల్లిలో టిడిపి నాయకులు రెడ్డెప్పరెడ్డి, ఆర్‌జె. వెంకటేష్, రాజన్న, సుధా కర, సుధాకర్ రావు, మల్లికార్జున, సర్పంచులు పాపులమ్మ మల్లప్ప, సుబ్రమణ్యం, శ్రీవాణి నవీన్, మాజీ జడ్‌పిటిసి సుజాత, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీపతి, సుధాకర్‌రావు, షఫీ, విజయ్, చిన్నబాబు పాల్గొన్నారు. **రైల్వే కోడూరు:** ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా భారీ రక్తదాన శిబిరాన్ని స్థానిక టిడిపి కార్యాలయంలో కుడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి, ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా విశాల్‌రెడ్డి, ముక్కా సాయి వికాస్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్‌లో ఎన్‌టిఆర్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **కలకడ:** మండల కేంద్రమైన కలకడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలకు ఆయన చేసిన సేవలను కొనియాడి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** లక్కిరెడ్డిపల్లి టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల నాయకులు యనుమల మదనమోహన్ మాట్లాడుతూ ఎన్‌టి.రామారావు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. నిరుపేదలకు ఆహార భద్రత, కిలో రెండు రూపాయలు బియ్యం, పేదలకు పక్కా గృహాలు, నిరుపేదలకు పింఛన్‌ను అమలు చేసి చెరగని ముద్ర వేశారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎపిఐఐసి చైర్మన్ యర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్‌ఎండి షఫీ నాయక్, మాజీ ఎంపిటిసి జయరాములు, దేవేందర్ రెడ్డి, కాకుళ్లారం సర్పంచ్ మల్‌రెడ్డి, సుధీర్, సయ్యద్ మక్బూద్, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు. **కలికిరి:** కలికిరి క్రాస్‌రోడ్‌లో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి ఉపాధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు సహదేవరెడ్డి, మైనారిటీ నాయకులు సనా వుల్లా, వైజాగ్‌బాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని రెడ్డిపల్లిచెరువు కట్ట సమీపంలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామ చంద్రయ్య నాయుడు, మండల అధ్యక్షుడు ఆరే సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి జగదీష్‌రెడ్డి, పల్లపు జనార్ధన, నారాయణ నాయుడు, శంకర్‌రాజు, సుబ్బన్న, శివారెడ్డి పుప్పాల మల్లీ, కొండేటి రమణ పాల్గొన్నారు. **పీలేరు :** నియోజకవర్గ స్థాయిలో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానుల మధ్య ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొట్ట మొదటిసారిగా స్థానిక సంస్థల్లో మహిళలకు, బిసిలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టి, అనేక మంది మహిళలకు, బిసిలకు రాజకీయ భవిష్యత్తు ప్రసాదించి, దేశంలో ఎక్కడ లేని విధంగా తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సామాజిక పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి సంచలనం సృష్టించారని అన్నారు. **వీరబల్లి :** టిడిపి మండల అధ్యక్షులు ఎం.భానుగోపాల్ రాజు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. టిడిపి నాయకులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి, సుగావాసి ప్రసాద్‌బాబు పుట్టినరోజు సందర్భంగా బైక్ ర్యాలీ చేస్తూ రాయచోటికి వెళ్లారు. **నందలూరు :** ఎన్‌టిఆర్ వర్ధంతిని మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి మాజీ రీజినల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలోని పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులుపల్లె సుబ్రహ్మణ్యం, పసుపులేటి ప్రవీణ్‌కుమార్, నారప శెట్టి శివ, చామంచి పెంచలయ్య పాల్గొన్నారు.



లక్కిరెడ్డిపల్లెలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న టిడిపి నాయకులు



రాజంపేట : ప్రజలకు అల్పాహారం అందిస్తున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం : జెసి



రైల్వేకోడూరు : ర్యాలీని ప్రారంభిస్తున్న జెసి ఆదర్శరాజేంద్రన్, ఎమ్మెల్యే శ్రీధర్

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అన్నారు. పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జెసి ప్రారంభించారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయం నుంచి ఎర్రచందనం పార్క్ వరకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, డిఎఫ్ఒ జగన్నాథం సింగ్, ఫారెస్ట్ రేంజర్ శ్యాంసుందర్, ఎంపిడిఒ నాగార్జునరావు, తహశీల్దార్ మహబూబ్‌చాంద్ పలు శాఖల అధికారులు, పారిశుధ్య కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. ఎర్రచందనం పార్కులో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రి వద్ద చీపురు పట్టి ఆస్పత్రిలో పరిసరాలను శుభ్రం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వ ర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఎమ్మెల్యే శ్రీధర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** పారిశుధ్యం పై ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి ఉండాలని ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి, ఎఒ రమేష్‌బాబు, ఎంఇఒ పద్మావతి, వ్యవసాయ అధికారి మురళీమోహన్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన నిమ్మనపల్లిలో ఎంపిడిఒ కార్యాలయం నుంచి వివిధ శాఖల సిబ్బందితో ఘనంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ కార్యాలయం వద్ద సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయం నుంచి స్థానిక బస్టాండు వరకు టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, మండల స్థాయి అధికారులు కార్యక్రమంలో ర్యాలీగా పాల్గొని మానవహారంతో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. **రామాపురం :** ఎంపిడిఒ జాషువా ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది, ఉపాధి ఎపిఒ ప్రజల ఆధ్వర్యంలో వెలుగు ఎపిఎం దేవయాని వారి కార్యాలయం సిబ్బంది కలసి మానవహారం చేపట్టి స్వచ్ఛత శుభ్రత పై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రభుత్వ కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు వరకు ర్యాలీ నిర్వహించారు. **కలకడ:** మండలంలో ప్రజలు పారిశుధ్యంపై అవగాహన కలిగి ఉండాలని ఎంపిడిఒ అబ్దుల్ రహీం, తహశీల్దార్ ఫణికుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కలకడ మండల పరిషత్ కార్యాలయం నుండి వివిధ శాఖల సిబ్బందితో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ లో భాగంగా పారిశుధ్య పనులపై అవగాహన కల్పించి చెత్తా చెదారాన్ని స్వయంగా పరకలతో తోసి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, విద్యార్థులు ఎంపిడిఒ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. **పుల్లంపేట :** మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం నుంచి బస్టాండ్ సమీపంలోని నాలుగు రోడ్ల కూడలి వరకు అధికారులు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేసినట్లు ఎఒ శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో చెత్తకుప్పలను తొలగించి పంచాయతీ మొత్తం బ్లీచింగ్ చెల్లిం చడం జరిగిందని రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్లాస్టిక్‌లో వ్యర్థాలను తొలగిం చినట్లు చెప్పారు. మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. **గాలివీడు :** స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవ హారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమములో ఎంపిడిఒ, సర్పంచ్, వైస్ ఎంపిపి, ఎంఇఒ, ఇఒపిఆర్‌డి, సిబ్బంది పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** మండలంలోని హార్సిలీహిల్స్ నందు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎపి టూరిజం ఛైర్మన్ నూకసాని బాలాజీ, మున్సిపల్ కమిషనర్ జి.వి పల్లవి, తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి జయచంద్రరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నగర పంచాయతీ కార్యాలయం నుంచి దిగువ బస్టాండ్ మీదుగా జ్యోతి బస్టాండ్ వరకు మున్సిపల్ అధికారులు మరియు మండల అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దఎత్తున మున్సిపల్, రెవెన్యూ,శిశు సంక్షేమ శాఖ,మండల సమాఖ్య అధికారులు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** మదనపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. కళాశాల పరిశుభ్రతే రాష్ట్ర పరిశుభ్రతకు దారి తీస్తుందని, తద్వారా పరిశుభ్రమైన దేశంగా అభివృద్ధి సాధించగలమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు. **వీరబల్లి :** మండల కేంద్రమైన వీరబల్లిలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా, టిడిపి నాయకులు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఆవరణంలో మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేవారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నూర్జహాన్, తహశీల్దార్ శ్రావణి, టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, సర్పంచ్ నాగార్జున చారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సరస్వతి, లలిత, ఎపిఎం ఖాదర్ వలీ, వైద్య అధికారి జియాఉల్లా, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. **చిన్నమండెం :** మండలంలో పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా 13 గ్రామపంచాయతీలలో పారిశుధ్య పనులు, మానవ హారాలు, అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, డ్వాక్రా సంఘాల సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో పరిశుభ్రత పనులు నిర్వ హించారు. **కలికిరి:** స్వచ్ఛతతోనే ఆరోగ్యం లభిస్తుందని భానుమూర్తి రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కలికిరి క్రాస్ రోడ్ లో కదిరి మేజర్ పంచాయతీ ఇఒ అశోక ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ర్యాలీ నిర్వ హించి, స్వచ్ఛ దివస్‌పై ప్రతిజ్ఞ చేశారు. **లక్కిరెడ్డిపల్లి :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమ ంలో భాగంగా మానవతా అధ్యక్షుడు షఫీ నాయక్ ఆధ్వర్యంలో ఎంపిడిఒ, ఎంఇఒ కార్యాల యాల్లోని ఆవరణంలో ఉన్న కంప చెట్లు, చెత్త చెదారంను ప్రోక్లయిన్ తో శుభ్రం చేయించారు. కార్యక్రమంలో లిమానవతా చైర్మన్ బాలసుబ్రమణ్యం, చక్రె నాయక్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** సమిష్టి కృషితోనే స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని టిడిపి ఇన్‌ఛార్జి జయ చంద్రారెడ్డి తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ హరికుమార్, ఎంపిడిఒ ఉపేందర్ రెడ్డి, ఎంఇఒ త్యాగరాజు పాల్గొన్నారు. **నందలూరు :** గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఒ రాధాకృష్ణ, తహశీల్దార్ అమర్నాథ్ పేర్కొన్నారు. మండలంలో పారిశుధ్య పనులు, మానవ హారాలు, అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. **రాజంపేట అర్బన్ :** రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ దేశంలోనే అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వాసుపత్రి లో కార్యకర్తలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దెపల్లి ప్రతాప్‌రాజు, టిడిపి మండల అధ్యక్షులు గన్నెసుబ్బ నరసయ్యనాయుడు, మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, మండల ఉపాధ్యక్షులు ఆర్.సతీష్‌రాజు, పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, ఇడిమడకల కుమార్ పాల్గొన్నారు. **అన్నమాచార్యలో..** స్థానిక మున్సిపల్ మైదానంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర,-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో అన్నమాచార్య యూనివర్సిటీ ఎంబిఎ, ఎంసిఎ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా రాజం పేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియా దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రత కేవలం ఒక బాధ్యత కాదని, ఇది మన జీవన విధానమని తెలిపారు. అనంతరం మున్సిపల్ గ్రౌండ్ నుండి రాజంపేట పాత బస్టాండ్ వరకు ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొనడం తమకెంతో ఆనందంగా ఉందని అన్నమాచార్య యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, ప్రో ఛాన్సలర్ చొప్పా అభిషేక్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్. మల్లిఖార్జునరావు, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్‌ఎంవి నారాయణ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ ఎల్.ఓబులపతి, ఇఇఇ ఎన్‌ఎస్‌ఎస్ ఇన్‌ఛార్జి అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.



రాజంపేట: అన్నమాచార్యలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు



కలకడలో రోడ్డును శుభ్రం చేస్తున్న ఎంపిడిఒ, తహశీల్దార్



సమావేశంలో మాట్లాడుతున్న డిటిఒ ప్రసాద్

బస్సు, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2025లో భాగంగా శనివారం మదనపల్లి ఆర్‌టిఒ కార్యాలయంలో ఆర్‌టిసి లారీ డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ శివలింగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా రవాణా అధికారి ప్రసాద్, ఆర్‌టిఒ అశోక్‌ప్రతాప్‌రావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు కంటి చూపు బాగున్నప్పుడే వాహనాలను సమర్థవంతంగా నడపగల రన్నారు. ముఖ్యంగా లారీలు, బస్సు డ్రైవర్లు కంటి చూపుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎందుకంటే వారు సుదీర్ఘ ప్రయాణం చేయవలసి ఉంటుందని తెలిపారు. రహదారి నియమ, నిబంధనలు డ్రైవర్లు పాటించాలని, తద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా అధిక సంఖ్యలో డ్రైవర్లు హాజరు కావడం శుభ సూచకమన్నారు. కార్యక్రమంలో ఎంవిఐలు దినేష్ చంద్ర, శ్రీహరి, ఆర్‌టిఒ కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదం : రూ.6 లక్షలు ఆస్తి నష్టం

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మండల కేంద్రం తంబళ్లపల్లిలో అగ్నిప్రమాదం ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. సాలెవీధికి చెందిన పి.సరస్వతి తన కుమారుడు కిషోర్‌తో కలిసి పండగ కోసం రాయచోటిలోని బంధువుల ఇంటికి సోమవారం వెళ్లారు. తిరిగి శనివారం ఇంటికి వచ్చారు. ఇంట్లోని వస్తువులన్నీ కాలి బూడిదైనట్లు గుర్తించారు. షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. రూ.6 లక్షల నష్టం జరిగినట్లు బాధితురాలు వాపోయారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్‌హరికుమార్ సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ప్రమాదానికి జరిగిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులను పరామర్శించారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - లింగాల : మండలంలో పశువుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి మంగేష్ శని వారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 20న ఇప్పట్ల, దొండ్లవాగు, 21న చిన్న కుడాల, కామసముద్రం, కమ్మవారిపల్లె, 22న రామట్లపల్లె, అక్కులుగారిపల్లె, తెర్నాంపల్లె, 23న గుణకణపల్లె, పెద్దకూడల, 24న మూరారిచింతల, దిగువ పల్లె, బోనాల, 25న అంబకపల్లె, అంకేవానిపల్లె, 26న కోమన్నూతల, చెర్లోపల్లె, లింగాల, 27న వెలిదండ్ల, లోపట్నూతల, 28న తాతిరెడ్డిపల్లె, ఏగువ పల్లె, పార్నపల్లె, 29న కార్నపాపయ్యపల్లె, రామాపురం, ఇంటిఓబయ్యపల్లె గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు.

నేడు బిసి సంక్షేమ సంఘం ఆవిర్భావ సభ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్ : నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం ఆవిర్భావ సభను ఆదివారం స్థానిక చౌడేశ్వరి కల్యాణమండపంలో నిర్వహిస్తున్నామని అధ్యక్షులు చౌడం జొల్లు కొండయ్య తెలిపారు. ఆ మేరకు శనివారం చౌడేశ్వరి కల్యాణమండపంలో కొండయ్య, కార్యనిర్వాక అధ్యక్షులు కాటా రామదాసు మాట్లాడుతూ కార్యక్రమానికి జాతీయ బిసి సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు, జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తల లింగమూర్తి, బిసి ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాం జనేయులు, రాష్ట్ర బిసి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్ పాల్గొంటున్నారని తెలిపారు. జమ్మలమడుగు నియోజక వర్గంలోని బిసిలంతా కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాన కార్యదర్శి మేడికుర్తి జీవన్‌కుమార్, కోశాధికారి హెబ్బారే వెంకోబారావు, గౌరవ అధ్యక్షులు బడిగించల చంద్రమౌళి పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం : కేసు నమోదు

ప్రజాశక్తి-గాలివీడు

స్థానిక పంచాయతీ మంగళకాలనీలో నివాసమున్న నడింపల్లి దివ్యాంజలి కనిపించలేదని ఆమె భర్త పిచ్చల మల్లికార్జున ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ పి.శ్రీరాములు పేర్కొ న్నారు. పది రోజుల క్రితం బస్టాండులో కూరగాయల కోసం వచ్చి తిరిగి ఇంటి రాలేదని ఫిర్యా దులో పేర్కొన్నారని తెలిపారు. మల్లికార్జున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.